సోడియం

పల్లవి : అలా మండిపోకే సోడియం
నీటిలోన పడితే ప్రమాదం
చర్యాశీలతధికం నీకు
గాలిలోన క్షణముండలేవు
నిన్ను దాచు మార్గం ఏమిటో ? ॥2॥ ॥అలా॥

చరణం: చల్ల నీటితోనూ నీటి ఆవ్రితోనూ
చర్య చెందుతావూ శీఘ్రంగా
ఆక్సిజన్‌తో వేగంగా చర్య చెంది నీవూ
ఆక్సైడును పెరాక్సైడును ఇస్తావు
బలమైన విలీన ఆమ్లాలతోటి ॥2॥
హైడ్రోజన్ వాయువు విడుదల చేస్తావు
హాలోజన్లతోను హాలైడ్ల నిస్తావు
క్షయము చెందకుండా దాచాలంటే నిన్ను
ఉంచేరు కిరోసిన్ లో ॥అలా॥

చరణం: వంట సోడా గాను వాషింగ్ సోడా గానూ
ఉండి మేలు కలిగిస్తావు అందరికీ
తినే ఉప్పులోను అయొడిన్ తో కలిసి
రక్త ప్రసరణను నియంత్రిస్తావు
లోహ రూపంలో కన్న లవణాలు గానే నీవు ॥2॥
జనులందరికీ ప్రయోజనం కలిగిస్తావు
నువ్వు అధికమైతే బి.పి. అంటుంటారు
మోతాదులో నిన్ను తీసుకుంటూ ఉంటే
ఆరోగ్యమే భాగ్యమూ ॥అలా॥

రచన
వి.నాగమూర్తి

కాన్సెప్ట్ మరియు సహకారం

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : ignitephysics.weebly.com

P.BHANU CHANDRA MURTHY - 8121445688
SA(PS) – K.G..MUNICIPAL HIGH SCHOOL
PERALA - CHIRALA - PRAKASAM DISTRICT.

IGNITE PHYSICS THINK BETTER
ignitephysics.weebly.com